# సంఘ జీవనానికి సాయపడేది.. మోక్షానికి ఉపయోగపడేది



## విద్యా చరిత్ర

- విద్య అనే తెలుగు పదానికి మూలమైన సంస్కృత పదం విద్. విద్ అంటే తెలుసుకోవడం, కనుగొనడం, సంభవించడం, అవగాహన చెందడం, భావించడం, జ్ఞానాన్ని, ప్రజ్ఞను పొందడం.

**విద్యకు సమాన పదాలు**

1. శిక్ష- క్షాష్/శాస్ అనే సంస్కృత పదం నుంచి ఏర్పడింది. అంటే నియంత్రించుట, నిర్దేశించుట, బోధించుట.
2. సంస్కారం- శిశువుకు సరైన ఆకృతిని కలిగించుట. 16 సంస్కారాలు, షోడశ సంస్కారాలు
3. ధర్మం- ఆచరణ ద్వారా వికాసం పొందేది.

- విద్యను ఆంగ్లంలో Education అని అంటారు. దీనికి మూలమైన పదమే లాటిన్ భాష. Educare (శిశువును అభివృద్ధి చెందించుట), Educere (దారిని చూపుట) అనే లాటిన్ భాష పదాల కలయిక.

## విద్యా పరిమిత అర్థం, విస్తృత అర్థం

- పరిమిత అర్థం: నాలుగు గోడల మధ్య అభ్యసించేదే విద్య. అంటే కళాశాల, పాఠశాల, విద్యా సంస్థల్లో అభ్యసించేవి.
- బోధనా పద్ధతులు కలిగినవి.
- వ్యక్తి వికాసం దీన్ని సమర్థించినది- జాన్ డ్యూయి
- పాఠశాల మానవులపై ప్రభావాన్ని కలుగజేస్తుంది.
- పాఠశాల ఒక సూక్ష్మీకృత సమాజం
- జీవించడానికి తయారు కావడం కాదు 'జీవితమే విద్య'
- సామాజిక సామర్థ్యాలను పెంపొందించేదే విద్య
- తన పరిసరాలను నియంత్రించగలిగే తన అవకాశాలను అందిపుచ్చుకోగలిగే విధంగా వ్యక్తి సకల శక్తి సామర్థ్యాలను వికాసం చెందించేది విద్య.
- విస్తృత అర్థం: ఉయ్యాల నుంచి మొదలుకొని చనిపోయే వరకు కొనసాగేదే విద్య- జాన్ స్టూవర్ట్ మిల్ & ఎడ్వర్డ్ థింగ్
- సంపూర్ణ మూర్తిమత్వం
- బోధనా పద్ధతులు అవసరం లేనివి
- జీవిత అనుభవాల విద్య
- విద్యా ప్రతినిధి సంస్థల నుంచి విద్య అంటే విహార యాత్రలు, కుటుంబం, ఆట స్థలాలు మొదలైనవి.

## విద్య-చరిత్ర

1. ప్రాచీన యుగం- వేద, మలివేద, జైన, బౌద్ధ విద్యా విధానం
2. మధ్య యుగం- మహమ్మదీయుల విద్యా విధానం
3. ఆధునిక యుగం- విదేశీ విద్యా విధానం
4. స్వాతంత్ర్య అనంతర విద్యా విధానం

## ప్రాచీన యుగం

**వేదకాల విద్యా విధానం:** వేదాలు+ఉపనిషత్తులు కలిసిన కాలం

- వేదాలనే శృతులు అని కూడా అంటారు. అంటే 'జ్ఞానం' సామూహిక ప్రజ్ఞ, ఆధ్యాత్మికత అని అంటారు.
- ఉపనిషత్ అంటే దగ్గరగా ఉంచుట అని అర్థం.

**వేదాలు -4**

- రుగ్వేదం: మొట్టమొదటి వేదం, అతి ప్రాచీన వేదం. మొదటి పుస్తకంలోని మంత్రాలను సూక్తులు/సంహితలు అంటారు. ఇవి 1017. 10 భాగాలు/మండలాలు (10 యూనిట్స్)
- సామవేదం: భారతీయ సంగీత సంప్రదాయానికి మూలం. దీనిలోని భాగాలను అర్చికాస్ అంటారు. సరిగమపలు ఉండే వేదం.

**యజుర్వేదం:** యజ్ఞాలు, హోమాలు నిర్వహించే విధానం. ఇది రెండు భాగాలు. 1. బ్లాక్/కృష్ణ (మంత్రాలు), 2. వైట్/శుక్ల (ప్రార్థనలు)

- **అధర్వణ వేదం:** ప్రధానంగా వైద్య శాస్త్రం. 20 పుస్తకాలతో రూపొందించబడింది. 9వ పుస్తకం 'Astronomy'ని తెలయజేస్తుంది. దీన్ని ఉపాధ్యాయులు/పండితుల పుస్తకం అంటారు.
- పండితులు/అర్చకులు/పురోహిత వర్గం (4). వీరిని Ritvij/రుక్కులు అంటారు.

1. హోత్రి- ప్రథమ వర్గం- రుగ్వేదంలో అనుభవం
2. ఉద్గాత్రి- సామవేదంలో అనుభవం అందువల్ల సోమయజ్ఞ అని పిలుస్తారు.
3. అధ్వర్య- యజ్ఞాలు, యాగాలు వంటి క్రతువుల నిర్వహణ
4. బ్రాహ్మణ- వీరు పర్యవేక్షణ చేసేవారు

- ఒక్కొక్క Ritvij కి ముగ్గురు సహాయకులు ఉండేవారు.
- 17వ Ritvij 'సదాస్య'
- Ritvij ల సంఖ్య 16
- Ritvij ల వర్గాలు 4 (హోత్రి, ఉద్గాత్రి, అధ్వర్య, బ్రాహ్మణ.
- వర్గాలు 4: దీన్నే చాతుర్వర్ణ వ్యవస్థ అంటారు. వర్ణం అంటే దేహచ్ఛాయ ఆధారంగా వర్గీకరించబడినది. ఇది భగవంతుని సృష్టి అని భావించారు.
- శూద్రులు- వీరు నియత విద్యకు హాజరు కాలేదు. సామాజిక అనుభవాలను పొందారు. విద్యా సార్వత్రికరణ జరగలేదు. విస్తృత అర్థంలో ఉండేవారు.

**ఆశ్రమ దశలు:** బ్రహ్మచర్యం, గృహస్థాశ్రమం, వానప్రస్థం, సన్యాసం

1. **బ్రహ్మచర్యం: ఇది విద్యార్థి దశ.**

- బ్రహ్మచర్య ఉద్దేశం- ఇంద్రియ నిగ్రహణ, సత్‌శీల నిర్మాణం, సత్ప్రవర్తన.
- బ్రహ్మచర్యం రెండు దశలు: 1. ఉపకుర్వణం- కనీస విద్యాకాలం 12 సం.
  2. నైష్ఠిక- జీవితకాల బ్రహ్మచర్యం
- ఈ కాలంలో 5 సం.ల వయస్సుకే ఇంటి వద్ద సరస్వతి పూజతో విద్య ఆరంభ ఉత్సవం చేసేవారు.
- పాఠశాలలో చేరడానికి జరిపే ఉత్సవం ఉపనయనం. ఉప అంటే సమీప, నయనం అంటే జ్ఞానం.
- ఉపనయనాన్ని మవుజీబంధనం అనేవారు. అంటే గురువు దగ్గరకు చేర్చుట
- ఉపనయనం అనంతరం ద్విజులు అని సంబోధించేవారు
- ద్విజు అంటే రెండు జన్మలు
- మొదటి జన్మ- శరీరాకృతి
- రెండో జన్మ- జ్ఞానం/మోక్షం

**విద్యా సంస్థలు:** 1. గురుకులాలు/ఆశ్రమాలు-కింది స్థాయి విద్యా సంస్థలు, 2 పరిషత్‌లు- ఉన్నత విద్యా సంస్థలు, 3. సమ్మేళనాలు-ప్రతిభను ప్రదర్శించే స్థలాలు అంటే రాజులు సత్కరించచే ప్రాంతాలు.

- ఉపాధ్యాయులు: గురు, అతి గురు, ఆచార్య, ద్రష్ట, ఒజ్జ

## గురుకులాలోకి ప్రవేశం

- వారసత్వ లక్షణాల పరిశీలన అనంతరం
- విద్యార్థి: అంతేవాసి లేదా గురుకుల వాసి
- నడుముకు ధరించిన గుర్తింపు- మేఖల

**ప్రార్థన- ఓం సహనవతు**

**విద్యలు:** వృత్తి లేదా వర్ణ సంబంధ

బోధనా మాధ్యమం- సంస్కృతం

సంస్కృతి- హిందూ (జీవన విధానం)

నాగరికత- ఆర్య

ఆర్యులపై గ్రంథం- The Architect homes of the Aaryan's - By తిలక్

## ఆచరణాత్మక విద్యలు

- యాజాజ్ఞి, పశువుల మచ్చిక, నేలసాగు, భిక్షాటన
- భిక్షాటన ముఖ్య ఉద్దేశం- సానుభూతిని పెంపొందించుకోవడం, యాగాల్లో పాల్గొనడం
- విద్యా ముగింపు ఉత్సవం- స్నాతకం/సమవర్తనం అనే దానికి ముందు మూల్యాంకనం నిర్వహించేవారు.

**వానప్రస్థం**

- బంధాలకు దూరంగా వన, ఆశ్రమంలో కొనసాగడం

**సన్యాసం**

- సంచార జీవనాన్ని గడుపుతూ మోక్షం పొందే దశ
- బ్రాహ్మణులు- వేదాలు నేర్చుకునేవారు
- క్షత్రియులు- యుద్ధ విద్యలు
- వైశ్యులు- వాణిజ్య విద్య

**పురుషార్థములు 4**

- ధర్మ, అర్థ, కామ, మోక్ష. ధర్మానికి అధిక ప్రాధాన్యం ఉంది. అస్తేయ- దొంగతనం చేయరాదు.

## బోధనా పద్ధతులు

- ప్రకృతి ఆధారిత సహజ విద్య
- మౌఖిక/ఉపన్యాస/ఓరల్ పద్ధతి
- ఆచరణాత్మక పద్ధతి
- ప్రశ్నా పద్ధతి
- చర్చా పద్ధతి

**ధ్యానం మూడు దశలు**

- శ్రవణం- శ్రద్ధగా వినడం
- మననం/పునఃస్మరణ/రీకాల్
- నిధి ధ్యాసనం- సత్యాన్వేషణ దశ, అత్యున్నత దశ, జ్ఞానాన్ని నిజ జీవితంలో వినియోగించే దశ
- మానిటోరియల్ పద్ధతి- ప్రతిభావంతులను శ్రుతధరులు అని పిలుస్తారు. వీరితో సహ విద్యార్థులకు అందించే పద్ధతి మానిటోరియల్ పద్ధతి.
- దీన్ని ఆసియా దేశంతో పాటు ఇంగ్లండ్‌లో బెల్ అనే వ్యక్తి ప్రవేశపెట్టడం వల్ల బెల్ సిస్టమ్ అంటారు.

## ముఖ్య ఉపనిషత్తులు (4 రకాలు)

- చాందోగ్య ఉపనిషత్- దీనిలో వేదాలన్నీ చదివిన వ్యక్తి నారదుడు అని పేర్కొన్నారు.
- కానోప/ప్రశ్నోపనిషత్- అంటే ప్రశ్నా పద్ధతి గురించి వివరించేది.
- తైత్తిరీయోపనిషత్- విద్యార్థి ప్రశ్నించినప్పుడు సమాధానపరచడానికి నాలుగు అవకాశాలు ఇచ్చే వారని ఇందులో పేర్కొన్నారు.
- బృహదారణ్యక ఉపనిషత్తు- దీన్ని అనుసరించి అభ్యసనం మూడు దశలు
  1. శ్రవణం, 2. మననం, 3. నిధి ధ్యాసనం

**బోధనా లక్ష్యాలు**

- ప్రధాన లక్ష్యం మోక్షాన్ని పొందటం
- సంస్కృతి పరిరక్షణ, వ్యాప్తి, ఇతర లక్ష్యాలు
- చరిత్ర నిర్మాణం
- వృత్తి విద్యలు, బ్రహ్మచర్యం
- స్వీయ పరిపూర్ణత/సంపూర్ణ మూర్తిమత్వం

**బోధనా గమ్యాలు**

- అంతిమ ఆశయం విద్య.
- విద్య అంతిమ ఆశయం-చిత్త వృద్ధి నిరోధ అంటే బుద్ధిని క్రమబద్ధీకరించటం
- ఇవి రెండు రకాలు/దశలు

1. ఐహికం (అపర విద్య)- సంఘ జీవనానికి ఉపయోగపడేది
2. ఆయుష్మికం (పరా విద్య)- మోక్షానికి ఉపయోగపడేది

- వేదాలను అనుసరించి జ్ఞానం రెండు భాగాలు

1. నశ్వర జ్ఞానం- నశించిపోయేది అంటే భౌతిక శాస్త్రాలు, కళలు మొదలైనవి. వీటిని అపర విద్య అంటారు.
2. స్వ జ్ఞానం- నశించదు అంటే వేదాలు, 18 పురాణాలు మొదలైనవి అభ్యసించడం. దీన్నే పరా విద్య అంటారు.

- ఉన్నత స్థాయి ప్రణాళికల్లో దీన్ని బోధించారు.

విద్యా ప్రాధాన్యం- 3R's- Reading, Writing, Arithimetic

దుర్గాప్రసాద్
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్



## మాదిరి ప్రశ్నలు

1. ఉత్తమ వ్యక్తిగా సంఘజీవనం గడపటానికి ఎన్ని రకాల విద్యలు ఉపయోగపడతాయి?
   1. ఐదు 2. రెండు
   3. నాలుగు 4. ఆరు
2. ఒక వ్యక్తి తన జీవిత కాలం ఎన్ని ఆశ్రమాల్లో గడుపుతాడు?
   1. ఐదు 2. రెండు
   3. మూడు 4. నాలుగు
3. ఉపనిషత్తుల ప్రకారం అభ్యసనాన్ని ఎన్ని దశలుగా విభజించారు?
   1. ఐదు 2. రెండు
   3. మూడు 4. నాలుగు
4. ప్రాచీన కాలంలో బోధనా భాష?
   1. పాళి 2. హిందీ
   3. సంస్కృతం 4. అరబిక్
5. వేద కాలంలో విద్య అంతిమ లక్ష్యం?
   1. మోక్షాన్ని పొందటం
   2. నగర, గ్రామ పాలన
   3. బ్రహ్మచర్యం
   4. జ్ఞాన సముపార్జన
6. ఆత్మ సాక్షాత్కారం అనేది ఏ కాలపు విద్యా లక్ష్యం?
   1. వేద కాలం 2. బౌద్ధ కాలం
   3. జైనుల కాలం
   4. మహ్మదీయుల కాలం
7. వేద విద్య కరికులమ్‌లో అధ్యయనం చేసే వేదాలు వరుసగా?
   1. యజు, రుగ్వేద, సామ, అధర్వణ
   2. రుగ్వేద, సామ, అధర్వణ, యజు
   3. రుగ్వేద, యజు, సామ, అధర్వణ
   4. అధర్వణ, రుగ్వేద, యజు, సామ
8. ప్రాచీన కాలపు గురుకులాల్లో విద్యా విధానం ఏ లక్ష్యంగా నడిచింది?
   1. చిత్త వృత్తి నిరోధం
   2. నైతికత
   3. ఆధ్యాత్మికత
   4. చిత్త వృత్త నేపథ్యం
9. భోజ పత్రాల రాత విధానం ఏ కాలంలో వాడేవారు?
   1. వేద కాలం 2. భోజ రాజుల కాలం
   3. జైనుల కాలం 4. బౌద్ధుల కాలం
10. వేదకాల విద్యార్థుల సర్వాంగన వికాసానికి సరిపోయిన అధ్యయన శాస్త్రం?
   1. తత్వ 2. వ్యాకరణ
   3. చంధ 4. పైవన్నీ
11. కింది వాటిలో వేద విద్య అధ్యయనానికి సరిపోయే భాష?
   1. పాళి 2. సంస్కృతం
   3. ప్రాకృతం 4. పైవన్నీ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 4 | 3. 3 | 4. 1 |
| 5. 1 | 6. 1 | 7. 3 | 8. 1 |
| 9. 1 | 10. 4 | 11. 2 | |

నిపుణ విద్య, ఉద్యోగ సమాచారం

### ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీలో..

ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 63
- పోస్టులు: ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్
- విభాగాలు: సివిల్, ఎలక్ట్రికల్, హెచ్‌ఆర్, ఫైనాన్స్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 13
- వెబ్‌సైట్: https://ntpcrel.co.in

### కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో...

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 7
- పోస్టులు: సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్
- విభాగాలు: మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 12
- వెబ్‌సైట్: www.cochinshipyard.in

### నేషనల్ సీడ్స్‌లో...

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: గ్రేడ్-4 ట్రాన్స్‌లేటర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 8
- వెబ్‌సైట్: https://www.indiaseeds.com

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్.. జాగ్రఫీ, బయాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# పల్లవుల కాలంలో గూఢచారులను ఏ పేరుతో పిలిచేవారు?




1. పల్లవులు విదేశీయులు అని వాదించిన చరిత్రకారుడు?
   1) నీలకంఠ శాస్త్రి 2) పరబ్రహ్మశాస్త్రి
   3) లూయిస్ రైస్ 4) వి.ఎ.స్మిత్
2. మహా పల్లవ వంశ స్థాపకుడు?
   1) సింహవిష్ణువు 2) మహేంద్రవర్మ
   3) రవివర్మ 4) నరసింహవర్మ
3. సింహవిష్ణువు పట్ల తమిళభూమిలో అణచివేతకు గురైనవారు?
   1) కలభ్రులు 2) ఆనంద గోత్రజులు
   3) ఇక్ష్వాకులు 4) విష్ణుకుండినులు
4. మహా పల్లవుల కాలంలో కృష్ణాప్రాంతాన్ని ఏ విధంగా పిలిచేవారు?
   1) పుల్లలూర్ 2) కర్మరాష్ట్రం
   3) కోనసీమ 4) లాటరాజ్యం
5. నీలకంఠశాస్త్రి ప్రకారం సింహవిష్ణు పరిపాలనా కాలం?
   1) క్రీ.శ. 550-92
   2) క్రీ.శ. 550-60
   3) క్రీ.శ. 550-70
   4) క్రీ.శ. 555-90
6. సింహవిష్ణువు తండ్రి?
   1) సింహవర్మ 2) ఆదిత్యవర్మ
   3) మహేంద్రవర్మ 4) నరసింహవర్మ
7. ఏ బాదామి చాళుక్య రాజుతో సింహవిష్ణువు పోరాడాడని కొందరు చరిత్ర కారులుభావించారు?
   1) మొదటి పులకేశి
   2) రెండో పులకేశి
   3) కీర్తివర్మ 4) మంగళేశుడు
8. సింహవిష్ణువు ఆరాధించే దేవుడు?
   1) ఇంద్రుడు 2) బ్రహ్మ
   3) వినాయకుడు 4) విష్ణువు
9. సింహవిష్ణువు ఆస్థాన కవి?
   1) దండి 2) భారవి
   3) పొన్న 4) రన్న
10. కిరాతార్జునీయం అనే సంస్కృత రచన ఎవరి కృతి?
   1) కాళిదాసు 2) భారవి
   3) దామోదర కవి 4) పంపకవి
11. మహాబలిపురంలో ఆదివరాహ గుహలో ఉన్న ప్రతిమలు?
   1) లక్ష్మి-దుర్గ 2) చండీ-లక్ష్మీ
   3) పార్వతి-సరస్వతి
   4) పైవేవీకాదు
12. క్రీ.శ. 600 - 630 వరకు పరిపాలించిన పల్లవరాజు?
   1) సింహవర్మ
   2) మొదటి మహేంద్ర వర్మ
   3) నరసింహవర్మ
   4) సింహవిష్ణువు
13. కాంచీపురం ఏ నదీ తీరాన ఉంది?
   1) కృష్ణా 2) కావేరి
   3) ప్రాణహిత 4) వేగవతి
14. 'గుణభర' అనే బిరుదు పొందిన పల్లవరాజు?
   1) సింహవిష్ణువు
   2) మొదటి మహేంద్రవర్మ
   3) నరసింహవర్మ
   4) రెండవ మహేంద్రవర్మ
15. ఏ పల్లవరాజు తొలిసారిగా తొండైమండలంలో గుహాలయాలు నిర్మించాడు?
   1) సింహవిష్ణువు
   2) మొదటి పరమేశ్వరవర్మ
   3) మొదటి మహేంద్రవర్మ
   4) రెండో మహేంద్రవర్మ
16. మొదటి మహేంద్రవర్మకు సమకాలీనుడైన బాదామి చాళుక్య రాజు?
   1) మొదటి పులకేశి
   2) రెండవ పులకేశి
   3) కీర్తివర్మ 4) మంగళేశుడు
17. పుల్లలూరు యుద్ధం ఎవరి మధ్య జరిగింది?
   1) నరసింహవర్మ- కీర్తివర్మ
   2) మొదటి మహేంద్రవర్మ - రెండో పులకేశి
   3) సింహవిష్ణువు - జయసింహుడు
   4) రెండో మహేంద్ర వర్మ-విష్ణు వర్ధనుడు
18. సిత్తన్న వాసల్‌కు చెందిన చిత్రలేఖనాలు ఎవరి కాలం నాటివి?
   1) మొదటి మహేంద్ర వర్మ
   2) రెండో మహేంద్రవర్మ
   3) దంతివర్మ 4) రాజసింహ
19. మొదటి మహేంద్రవర్మ రచించిన గొప్ప గ్రంథం?
   1) మత్తమహిమ 2) మత్తమాధుర్యం
   3) మత్తసంభూతి
   4) మత్త విలాస ప్రహసనం
20. శివభక్తుడైన అప్పర్ ప్రోద్బలంతో పల్లవ రాజైన మొదటి మహేంద్రవర్మ శైవుడిగా మారాడు. కానీ ప్రారంభంలో అతడు ఆచరించిన మతం?
   1) జైనం 2) బౌద్ధం
   3) హిందూమతం 4) వైష్ణవం
21. మొదటి మహేంద్రవర్మ బ్రహ్మ, ఈశ్వరుడు, విష్ణువులకు గుహాలయాలు కట్టించాడని తెలిపిన శాసనం?
   1) కాంచీపుర శాసనం
   2) మహేంద్రవాడి శాసనం
   3) తిరుచునాపల్లి శాసనం
   4) మండగపట్టు శాసనం
22. మొదటి మహేంద్రవర్మ కొండచరియలను తొలిపించి ఎక్కడ గుహాలయం నిర్మించలేదు?
   1) మామండూరు 2) తిరుపతి
   3) దళవానూరు 4) మహేంద్రవాడి
23. మొదటి మహేంద్రవర్మ ఎవరి వద్ద సంగీతం నేర్చుకున్నాడు?
   1) వీణాచార్యుడు 2) బ్రహ్మశాస్త్రి
   3) రుద్రాచార్యుడు 4) కోటాచార్యుడు
24. మొదటి మహేంద్ర వర్మ నిర్మించిన పెద్ద తటాకం (చిత్రమేఘ) ఉన్న ప్రాంతం?
   1) కాంచీపురం 2) మహాబలిపురం
   3) మామండూరు 4) మహేంద్రవాడి
25. మామల్లపురంలోని పంచపాండవ రథాల నిర్మాత?
   1) మొదటి మహేంద్రవర్మ
   2) మొదటి నరసింహవర్మ
   3) భీమవర్మ 4) రవి కీర్తి
26. పల్లవుల కాలంనాటి శిల్పాల్లో గంగావతరణం అతి ప్రధానమైంది. దీన్ని రాతిలో రచించిన ఒక శాస్త్రీయ పద్య కావ్యం అని ఏ చరిత్ర కారుడు అన్నాడు?
   1) వి.ఎ.స్మిత్
   2) నేలటూరి వెంకటరమణయ్య
   3) పరబ్రహ్మ శాస్త్రి
   4) నీలకంఠ శాస్త్రి
27. మహామల్లుడనే బిరుదు ధరించిన పల్లవరాజు?
   1) మొదటి మహేంద్రవర్మ
   2) మొదటి నరసింహవర్మ
   3) గోవింద వర్మ 4) కీర్తివర్మ
28. సింహళదేశంలో సింహాసనంపై మారవర్మను పునఃప్రతిష్ఠ చేసింది?
   1) మొదటి మహేంద్రవర్మ
   2) మొదటి నరసింహవర్మ
   3) కంపవర్మ 4) రవికీర్తి
29. మొదటి నరసింహవర్మ బాదామి చాళుక్యుల సైన్యాలను ఏ యుద్ధంలో ఓడించాడు?
   1) పుల్లలూరు 2) కాంచీపురం
   3) మణిమంగళం
   4) నర్మదానది తీరాన
30. వాతాపి కొండ బిరుదు ధరించిన రాజు?
   1) అపరాజిత వర్మ
   2) మొదటి నరసింహవర్మ
   3) రెండో పరమేశ్వర
   4) నృపతుంగవర్మ
31. మొదటి నరసింహవర్మ కాలంలో పల్లవ రాజ్యంలో సంచరించిన చైనా బాటసారి?
   1) ఫాహియాన్ 2) ఇత్సింగ్
   3) హ్యుయాన్‌త్సాంగ్
   4) పైవేవీకాదు
32. కాంచీపురం ఘటికలో వైదిక విద్యలను అభ్యసించిన బౌద్ధ తర్కశాస్త్రవేత్త?
   1) సుందరమూర్తి 2) మహావీర
   3) దిఙ్నాగుడు 4) మౌనవ్రతుడు
33. పల్లవుల కాలం నాటి సుప్రసిద్ధ ఓడరేవు పట్టణం?
   1) కాంచీపురం 2) మండనూరు
   3) తిరుచునాపల్లి 4) మహాబలిపురం
34. భైరవ కొండలో ఉన్న గుహాలయ నిర్మాత?
   1) మొదటి మహేంద్రవర్మ
   2) మొదటి నరసింహవర్మ
   3) రవి వర్మ 4) కీర్తివర్మ
35. రాజసింహ బిరుదాంకితుడైన పల్లవరాజు ఎవరు?
   1) నందివర్మ
   2) రెండో నరసింహవర్మ
   3) భీమ వర్మ
   4) పైఎవరూ కాదు
36. కాంచీపురంలోని ప్రసిద్ధ కైలాసనాథ ఆలయ నిర్మాత?
   1) మొదటి మహేంద్రవర్మ
   2) మొదటి నరసింహవర్మ
   3) మూడో మహేంద్రవర్మ
   4) రాజసింహుడు (రెండోనరసింహవర్మ)
37. జగద్గురు శంకరాచార్యులు ఏ పల్లవరాజుకు సమకాలీనుడంటారు?
   1) మొదటి మహేంద్రవర్మ
   2) మొదటి నరసింహవర్మ
   3) రాజసింహుడు
   4) సింహవిష్ణువు
38. రెండో పరమేశ్వర వర్మ పరిపాలనా కాలంలో ఏ బాదామి చాళుక్య రాజు కంచిలో ప్రవేశించాడు?
   1) రణరాగుడు 2) కీర్తివర్మ
   3) యువరాజు రెండో విక్రమాదిత్యుడు
   4) జయసింహ
39. ఏ శాసనం పల్లవ ప్రభుత్వ మంత్రివర్గాన్ని పేర్కొన్నది?
   1) మండగపట్టు శాసనం
   2) తిరుచునాపల్లి శాసనం
   3) వైకుంఠ పెరుమాళ్ శాసనం
   4) పైవేవీకాదు
40. చైనాదేశ చక్రవర్తి వద్దకు రాయబారం పంపిన పల్లవరాజు?
   1) రాజసింహుడు
   2) మొదటి పరమేశ్వరవర్మ
   3) రెండో పరమేశ్వర వర్మ
   4) మొదటి నందివర్మ
41. బాహూర్ తామ్ర శాసనం ఏ రాజుకు చెందినది?
   1) గోవిందవర్మ 2) అపరాజితవర్మ
   3) నృపతుంగవర్మ 4) కంపవర్మ
42. రెండో నందివర్మ సేనాధిపతి ఎవరు?
   1) జయచంద్రుడు 2) శ్రీఉదయుడు
   3) భానుచంద్రుడు
   4) ఉదయ చంద్రుడు
43. పల్లవ ప్రభువుల చిహ్నం ఏది?
   1) అశ్వం 2) రథం
   3) వృషభం 4) సూర్యుడు
44. హ్యుయాన్‌త్సాంగ్ కాంచీపురంలో ఎన్ని సంఘారామాలున్నాయని పేర్కొన్నారు?
   1) 50 2) 200
   3) 150 4) 100
45. పల్లవుల కాలంలో గూఢచారులను ఏ పేరుతో పిలిచేవారు?
   1) సంజరంతకులు 2) దూతికలు
   3) అమాత్యులు 4) పైఎవరూకాదు
46. అష్టాదశపరిహార అనే పన్నులు ఏ దక్షిణాపథ చక్రవర్తులు వసూలు చేశారు?
   1) వేంగీచాళుక్యులు 2) పల్లవులు
   3) నవీన చోళులు
   4) బాదామిచాళుక్యులు
47. పల్లవుల కాలంలో మహామల్లపురంతో పాటు విదేశీ వ్యాపారంలో కీలక పాత్ర వహించిన మరో ఓడరేవు పట్టణం?
   1) కాంచీపురం 2) నాగపట్టణం
   3) పుల్లలూరు 4) దళవానూర్
48. స్వతంత్ర చోళవంశ స్థాపకుడు ఎవరు?
   1) మొదటి పరాంతకుడు
   2) విజయాలయుడు
   3) రెండోపరాంతకుడు
   4) రాజేంద్రుడు
49. విజయాలయ చోళుని కుమారుడెవరు?
   1) మొదటి ఆదిత్యుడు
   2) మొదటి రాజేంద్రుడు
   3) వీర చోళుడు
   4) రెండో ఆదిత్యుడు
50. విజయాలయుడు ఎక్కడ నిశుంభసూదినీ (దుర్గ) ఆలయాన్ని నిర్మించాడు?
   1) కాంచీపురం 2) మధురై
   3) తంజావూరు 4) ఉత్తరమేరూర్
51. చివరి పల్లవ రాజైన అపరాజితవర్మను వధించి కాంచీపురం ఆక్రమించిన చోళ రాజు?
   1) విజయాలయుడు
   2) మొదటి పరాంతకుడు
   3) మొదటి ఆదిత్య చోళుడు
   4) రాజరాజు
52. ఏ చోళ చక్రవర్తి మధురైకొండ బిరుదు ధరించారు?
   1) ఆదిత్య చోళుడు
   2) రాజరాజు
   3) మొదటి పరాంతకుడు
   4) రాజేంద్రుడు
53. మొదటి పరాంతకుడు వల్లాల యుద్ధంలో (క్రీ.శ.916) ఓడించిన రాష్ట్రకూట రాజు?
   1) దంతిదుర్గుడు
   2) మొదటి గోవిందుడు
   3) రెండో కృష్ణుడు
   4) రెండో విజయాలయుడు
54. చాళుక్య-చోళుల పాలన ఏ రాజుతో ప్రారంభమైంది?
   1) రాజాధిరాజు
   2) కుళోత్తుంగచోళుడు
   3) ఆది రాజేంద్రుడు
   4) వీర రాజేంద్రుడు
55. తక్కోలం యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది?
   1) క్రీ.శ. 945 2) క్రీ.శ. 950
   3) క్రీ.శ. 946 4) క్రీ.శ. 949

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-1 | 3-1 | 4-2 |
| 5-4 | 6-1 | 7-3 | 8-4 |
| 9-2 | 10-2 | 11-1 | 12-2 |
| 13-4 | 14-2 | 15-3 | 16-2 |
| 17-2 | 18-1 | 19-4 | 20-1 |
| 21-4 | 22-2 | 23-3 | 24-3 |
| 25-2 | 26-4 | 27-3 | 28-3 |
| 29-3 | 30-1 | 31-3 | 32-3 |
| 33-4 | 34-1 | 35-2 | 36-4 |
| 37-3 | 38-3 | 39-3 | 40-1 |
| 41-3 | 42-4 | 43-3 | 44-4 |
| 45-1 | 46-2 | 47-2 | 48-2 |
| 49-1 | 50-3 | 51-3 | 52-3 |
| 53-3 | 54-2 | 55-4 | |

తెలుగు అకాడమీ సౌజన్యంతో